# ఇండియన్ ఎకానమీ

## పేదరికం

పేదరికం అంటే ఏమిటి? దానికి కారణాలు... నిర్వచనాలు... నిర్మూలనా చర్యలు.. దాన్ని లెక్కించడానికి ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తోన్న పద్ధతి... పేదరికం అంతరాన్ని తెలిపే సూత్రం... ఇవన్నీ భారత ఆర్థిక వ్యవస్థ అధ్యయనంలో ముఖ్యమైన అంశాలే. అభ్యర్థులు వీటి గురించి సమగ్రంగా తెలుసుకోవాలి.

✪ కనీస అవసరాలు లేని స్థితిని తెలిపేది?

జ: పేదరికం

✪ 'పేదరికం విషవలయం' అనే భావనను తెలియజేసింది?

జ: రాగ్నర్ నర్క్స్

✪ 'దీర్ఘకాల ఆరోగ్య జీవనానికి సౌకర్యాలు కొరవడటం, స్వేచ్ఛ, స్వాభిమానం ఇతరుల నుంచి గౌరవం తగ్గడమే పేదరికం' అని తెలిపింది?

జ: మానవాభివృద్ధి నివేదిక

✪ 'కనీస అవసరాలతో పాటు స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం పొందలేని స్థితిని పేదరికం' అని పేర్కొంది?

జ: ఐక్యరాజ్య సమితి

✪ 'పేదరికం అనుభవించే వాడి బాధను గుడ్డివాడు కూడా చూడగలడు' అని అన్నది?

జ: అమర్త్యసేన్

✪ సాపేక్ష పేదరికం అంటే ఏమిటి?

జ: ఆదాయాల్లో హెచ్చుతగ్గులు పోల్చి, అల్పాదాయాల వారిని పేదలుగా పరిగణించడం.

✪ నిరపేక్ష పేదరికం అంటే?

జ: కనీస జీవనావసరాలు లేని స్థితి

✪ ఆదాయ అసమానతలను తెలిపే పేదరిక భావన ఏది?

జ: సాపేక్ష పేదరికం

✪ ఆదాయ అసమానతలు తెలిపే రేఖ?

జ: లారెంజ్ వక్రరేఖ

✪ జీవన ప్రమాణాల స్థాయిని పోల్చి చెప్పే పేదరిక భావన?

జ: సాపేక్ష పేదరికం

✪ పేదరికపు రేఖ (Poverty line) అంటే?

జ: వ్యక్తి జీవితానికి అవసరమైన వాటికి చేయాల్సిన కనీస వ్యయాన్ని తెలిపేది.

✪ ఎగువ పేదరిక రేఖ (APL) అంటే?

జ: పేదరిక రేఖకు పైన ఉన్నవారిని తెలియజేస్తుంది.

✪ దిగువ పేదరికపు రేఖ (BPL) అంటే?

జ: పేదరిక రేఖకు కింద ఉన్నవారిని తెలియజేస్తుంది.


R-30-8-18
www.eenadupratibha.net
www.eenadupratibha.net

✪ భారతదేశంలో పేదరికాన్ని అంచనా వేసేది?

జ: NSSO

✪ పేదరికం అంచనాలను అధికారికంగా ఎవరు ప్రకటిస్తారు?

జ: నీతి ఆయోగ్

✪ మానవ పేదరికం సూచీ – 1ని ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1997

✪ మానవ పేదరికం సూచీ – 2ను ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1998

✪ పేదరికం లెక్కింపునకు తల లెక్కింపు నిష్పత్తి (HCR)ని ఎవరు రూపొందించారు?

జ: దండేకర్, రథ్

✪ పేదరికం లెక్కింపులో ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తోన్న పద్ధతి?

జ: తల లెక్కింపు నిష్పత్తి పద్ధతి

✪ గిని గుణకాన్ని అభివృద్ధి చేసినవారు?

జ: లారెంజ్

✪ గిని గుణకం విలువ?

జ: 0 – 1 మధ్య

✪ గిని సూచిక ఏ రకమైన పేదరికాన్ని అంచనా వేస్తుంది?

జ: సాపేక్ష పేదరికం

✪ సేన్ పేదరికపు సూచీ రూపకర్త?

జ: అమర్త్యసేన్

✪ సేన్ పేదరికపు సూచీకి మరో పేరు?

జ: P. ఇండెక్స్

✪ పేదరిక అంతర సూచీ (Poverty Gap) రూపకర్తలు?

జ: గౌరవ్‌దత్, మార్టిన్ రావాలియన్

✪ బహుముఖ పేదరికం సూచీ (MPI)ని ఎప్పుడు రూపొందించారు?

జ: 2010

✪ MPI ని ఎవరు రూపొందించారు?

జ: UNDP

✪ తలల లెక్కింపు పద్ధతిలో BPL జనాభాను లెక్కించే సూత్రం?

జ: $\text{HCR} = \dfrac{\text{BPL జనాభా}}{\text{మొత్తం జనాభా}} \times 100$

✪ పేదరికం అంతరాన్ని తెలిపే సూత్రం?

జ: $\text{పేదరికం అంతరం} = \dfrac{\text{BPL} - \text{BPL సగటు జీవన వ్యయం}}{\text{BPL}}$



www.eenadupratibha.net
www.eenadupratibha.net

✪ యూనిఫాం రీకాల్ పీరియడ్ (URP) లో పేదరికం అంచనా విధానాన్ని ఎలా తెలుపుతారు?

జ: ఒక నెలలో నిత్యావసరాలకు అయ్యే కనీస సగటు జీవన వ్యయం

✪ మిక్స్‌డ్ రీకాల్ పీరియడ్ (MRP) ప్రకారం పేదరికాన్ని అంచనా వేసే విధానం?

జ: URPకి అదనంగా ఒక ఏడాదిలో ఎక్కువ వాడని 5 వస్తువులు వస్త్రం, పాదరక్షలు, విద్యా, వైద్యం, మన్నిక ఉన్న వస్తువులపై చేసే కనిష్ఠ సగటు జీవన వ్యయం ఆధారంగా లెక్కిస్తారు.

✪ NSSO ఎప్పటి నుంచి పేదరికం లెక్కింపునకు URP, MRP లను ప్రవేశపెట్టింది?

జ: 61వ రౌండ్ (2004 – 05) నుంచి ప్రవేశపెట్టింది.

✪ 'ప్లానింగ్ అండ్ ది పూర్' రచయిత?

జ: మిన్హాస్

✪ 'పావర్టీ ఇన్ ఇండియా' రచయిత?

జ: దండేకర్, రథ్

✪ లక్డావాల కమిటీ ఎప్పుడు ఏర్పాటైంది?

జ: 1972

✪ ఐక్యరాజ్య సమితి పేదరికం నిర్మూలన దశాబ్దం?

జ: 1997 – 2006

✪ పేదరికం లెక్కింపునకు అవసరమయ్యే ఆహార పదార్థాల కేలరీల విలువ?

జ: గ్రామాల్లో 2,400 కేలరీలు, పట్టణాల్లో 2,100 కేలరీలు

✪ రంగరాజన్ కమిటీ ప్రకారం కుటుంబం (5గురు) నెలకు గ్రామీణ, పట్టణాల్లో సగటు వ్యయం ఎంత?

జ: రూ. 4,860 (గ్రామాల్లో), రూ. 7,035 (పట్టణాల్లో)

✪ భారతదేశంలో అత్యధిక పేదరికంలో ఉన్న రాష్ట్రాలు?

జ: 1) ఛత్తీస్‌గఢ్ (49.2%)

2) ఒడిశా (47.8%)

3) ఝార్ఖండ్ (45.9%)

✪ భారతదేశంలో తక్కువ పేదరికంలో ఉన్న రాష్ట్రాలు?

జ: 1) గోవా (6.3%)

2) హిమాచల్ ప్రదేశ్ – 10.9%

3) పంజాబ్ – 11.3%

✪ భారతదేశంలో పేదరికానికి కారణాలు?

జ: జనాభావృద్ధి, వ్యవసాయేతర ఉపాధి కొరత, అల్ప ఉన్నత విద్య, నిరుద్యోగిత, అభివృద్ధి వ్యూహం లేకపోవడం, సహజ వనరుల అల్ప వినియోగం, ప్రాంతీయ అసమానతలు, ద్రవ్యోల్బణం.

✪ పేదరికం నివారణ చర్యలు?

జ: విద్యా, నైపుణ్యాల పెంపు, గృహవసతుల పెంపు, భూసంస్కరణల అమలు, జనాభా నియంత్రణ, సాంకేతిక అభివృద్ధి, చిన్న పరిశ్రమల అభివృద్ధి, అసంఘటిత ఉపాధి పెంపు.

✪ పేదరిక నిర్మూలనకు లక్షిత వర్గాల వ్యూహాన్ని ఎప్పుడు అమలు చేశారు?

జ: 1970

✪ టెండుల్కర్ కమిటీ ప్రకారం దినసరి సగటు వ్యయం ఎంత?

జ: గ్రామాలు – రూ. 27.20, పట్టణాలు – రూ. 33.33

✪ రంగరాజన్ కమిటీ ప్రకారం పేదరిక అంచనాకు దినసరి సగటు వ్యయాలు?

జ: గ్రామాలు – రూ. 32, పట్టణాలు – రూ. 47

✪ ఆదాయ అసమానతలు అంటే?

జ: 1. ఆదాయంలో హెచ్చు తగ్గులు ఉండటం.

2. ఆదాయంలో సమానత్వం లేని స్థితి.

✪ ఆదాయ అసమానతలను కొలిచే రేఖ?

జ: లారెంజ్ వక్రరేఖ

✪ ఆదాయ అసమానతల పంపిణీ అధ్యయన కమిటీ అధ్యక్షుడు?

జ: మహలనోబీస్ (1960)

| **పేదరికం సంబంధ కమిటీలు** | **సంవత్సరం** |
|---|---|
| వై. కె. అలఘ్ కమిటీ | 1977 |
| లక్డావాలా కమిటీ నివేదిక | 1989 – 1993 |
| సురేష్ టెండూల్కర్ కమిటీ | 2005 – 2009 |
| ఎన్.సి. సక్సేనా కమిటీ | 2008 – 2009 |
| రంగరాజన్ కమిటీ | 2012 – 2014 |

| **రంగరాజన్ కమిటీ – పేదరికం అంచనాలు** | | |
|---|---|---|
| | **2009 – 10** | **2014 – 15** |
| పేదరికం | 38.2% | 29.5% |
| గ్రామీణ పేదరికం | 39.6% | 30.9% |
| పట్టణ పేదరికం | 31.5% | 26.4% |

## మాదిరి ప్రశ్నలు

1. లారెంజ్ వక్రరేఖ దేన్ని తెలియజేస్తుంది?

1) ఆదాయ అసమానతలు  2) స్త్రీ అక్షరాస్యత

3) నిరుద్యోగం  4) సార్థక డిమాండ్

2. భారతదేశంలో పేదరికాన్ని అంచనా వేసే సంస్థ?

1) NSDP  2) SEBI  3) NSSO  4) NSE

3. మానవ పేదరికం సూచీ – 1ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1995  2) 1996  3) 1998  4) 1997

**4.** ఐరాస పేదరిక నిర్మూలన దశాబ్దం?

1) 2005 – 2015  2) 1997 – 2006

3) 2000 – 2010  4) 2006 – 2016

**5.** మహలనోబీస్ కమిటీ అధ్యయనం చేసిన అంశం?

1) నిరుద్యోగం 2) పేదరికం

3) ఆదాయ అసమానతలు 4) శ్రామికుల లభ్యత

**6.** 'ప్లానింగ్ అండ్ ది పూర్' గ్రంథ రచయిత?

1) గాడ్గిల్ 2) మిన్హాస్ 3) వి.కె.ఆర్.వి. రావు 4) దత్

7. రంగరాజన్ కమిటీ ప్రకారం పేదరికం శాతం (2014 – 15)

1) 29.5% 2) 30.9% 3) 26.4% 4) 11.8%

**8.** గిని గుణకం విలువ?

1) 1 – 100 2) 0 – 1 3) 5 – 50 4) 6 – 61

**సమాధానాలు**

1-1; 2-3; 3-4; 4-2; 5-4; 6-2; 7-1; 8-2.

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net

www.eenadupratibha.net